


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఆగస్టు 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## అసెంబ్లీలో 'కాళేశ్వరం'పై చర్చ పెడతాం: సీఎం రేవంత్

- 'కాళేశ్వరం'పై చర్చించాకే చర్యలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించింది
- ఊరు, పేరు, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- ఇది పూర్తి స్వతంత్ర కమిషన్.. అందరి అభిప్రాయాలు తీసుకొని నివేదిక ఇచ్చింది
- కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించాకే ముందుకెళ్తాం
- మంత్రివర్గ సమావేశం తరువాత మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నివేదికను అసెంబ్లీలోపెట్టి చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకున్న తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని చెప్పారు. ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని, సిఫార్సుల ఆధారంగా చర్యలు ఉంటాయి తప్ప.. ఎలాంటి కక్షపూరిత చర్యలకు తావులేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల, న్యాయ, సాధారణ పరిపాలన శాఖలకు చెందిన ముగ్గురు కార్యదర్శులతో కమిటీ వేసి, సంక్షిప్త నివేదిక రూపొందించినట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కమిషన్ నివేదికపై కూలంకషంగా చర్చించి ఆమోదం తెలిపింది. అనంతరం

(మిగతా 2వ పేజీలో)



## రెండున్నర గంటల పాటు దంచి కొట్టిన వాన..

- బంజారాహిల్స్‌లో కూలినచెట్టు గచ్చిబౌలిలో పిడుగుపాటు..
- భారీగా స్తంభించిన ట్రాఫిక్ .. గంటలతరబడి నిలిచిన వాహనాలు
- మునిగిన దీన్‌దయాళ్ నగర్, ఎల్లారెడ్డిగూడ.. ఇళ్లలోకి వరద నీరు
- గరిష్టంగా బంజారాహిల్స్‌లో 11.23 సెం.మీ.ల వర్షపాతం
- ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111, ఫోన్ నెం. 9000113667
- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి.. సమన్వయంతో పనిచేయాలి: సిఎం రేవంత్

హైదరాబాద్: హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి సోమవారం నగరం నిలిచిపోయింది. రోడ్లన్నీ జలమయం కావడంతో పాటు అనేక ప్రాంతాల్లో చెట్లు కూలడంతో ఎక్కడిక్కడ ట్రాఫిక్ ఆగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో కిలోమీటరు దూరం దాటడానికి కనీసం అరగంటకు పైగా పట్టింది. ఇంకొన్ని చోట్ల గంటల తరబడి వాహనాలు ముందుకు కదలనే లేదు. వర్షం నేపథ్యంలో ద్విచక్ర వాహనచోదకులు మెట్రోరైల్ స్టేషన్ల కింద ఆగిపోవడంతో ఆ ప్రాంతాలు బాటిల్ నెక్స్‌గా మారి మరిన్ని ఇబ్బందులు తెచ్చాయి. సాధారణంగా మిగిలిన రోజుల కంటే మొదటి పని దినమైన సోమవారం ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)



## హస్తిన బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

- రిజర్వేషన్లపై జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు ఆందోళన
- ప్రత్యేక రైలుకు పిసిసి చీఫ్, మంత్రి పొన్నం పచ్చ జెండా



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే రణరంగమే

- దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తెలంగాణలో అందరికీ రాజ్యాధికారమే నా లక్ష్యం
- ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద దీక్షలో కల్వకుంట్ల కవిత



## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు
- మహేశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి కొండబాల



## ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమ స్ఫూర్తి శిబూ సోరెన్ కన్నుమూత

న్యూఢిల్లీ / రాంచీ: గిరిజన భూ నేత, ప్రాంతీయ ఉద్యమ వెన్నెముక శిబూ సోరెన్ కన్నుమూశారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి,కేంద్ర మాజీ మంత్రి, జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకులు, రాజ్యసభ ఎంపి అయిన సోరెన్ గిరిజన ఉద్యమాల సైరన్ గా పేరొందారు. అనారోగ్య కారణాలతో దేశ రాజధాని ఢిల్లీలోని సర్ గంగారాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ నేత తమ 81వ ఏట సోమవారం మృతి చెందారు. నెలరోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్యం కొద్ది రోజులుగా విషమిస్తూ వచ్చింది. ఆయన మృతి వార్తను సోరెన్ కుమారుడు, జార?ండ్ ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)

## జనంలోకి వెళ్దాం.. అసెంబ్లీలో ఎండగడదాం: కేసీఆర్



- కాంగ్రెస్ అబద్ధాలకు 'కాళేశ్వరం' కమిషన్ ముసుగు తొడిగారన్న కేసీఆర్
- ఏళ్లుగా బీఆర్ఎస్‌పై చేస్తున్న విమర్శలనే నివేదికలో పొందుపరిచారు
- ఎర్రవల్లిలో పార్టీ ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్
- అసెంబ్లీకి హాజరై వాస్తవాలను వివరించే యోచన
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయించాలనే భావన
- నేడు తెలంగాణ భవన్‌లో హరీశ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో రెండు పియర్స్ కుంగుబాటును సాకుగా చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. గతంలో ప్రతిపక్ష పార్టీగా, నేడు అధికార పార్టీగా కాంగ్రెస్ వల్లెవేస్తూ వస్తున్న అబద్ధాలకు పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ముసుగు వేసి బీఆర్ఎస్‌పై బురద చల్లే ప్రయ త్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అబ ద్ధాలను అసెంబ్లీతోపాటు ప్రజాక్షేత్రంలోనూ ఎండగట్టాలని పార్టీ నేతలను ఆదేశించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి నివాసంలో కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు కె. తారక రామారావు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో వరుస భేటీలు

(మిగతా 2వ పేజీలో)



## ఇది రైతు ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వం

కేంద్రం కేటాయించిన ఎరువులు కూడా రాష్ట్ర ప్రభుత్వం డ్రా చేయలేదు: కేటీఆర్

హైదరాబాద్: ఇది రైతు ప్రభుత్వం కాదని..రాక్షస ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సకాలంలో పంటలకు యూరియా అందించకపోవడంతో 70 లక్షల మంది రైతులు

(మిగతా 2వ పేజీలో)

# అసెంబ్లీలో 'కాళేశ్వరం'పై చర్చ పెడతాం: సీఎం రేవంత్

రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.



**నాడు హామీ ఇచ్చాం...**

రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోవడంపై అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతామని ఎన్నికలప్పుడు ప్రజలకు హామీ ఇచ్చా మని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దాని ప్రకారమే న్యాయరంగంలో విశేష అనుభవం ఉన్న ఉమ్మడి ఏపీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తొలి లోక్‌పాల్‌గా వ్యవహరించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించామని గుర్తుచేశారు. ఈ కమిషన్ 16 నెలలపాటు అందరి అభిప్రాయాలు తీసుకుని 665 పేజీల నివేదికను రూపొందించిందని, దీన్ని మంత్రివర్గం ఆమోదించిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతికి పాల్పడి అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయింది. ఈ విషయాన్ని కమిషన్ స్పష్టంగా తన నివేదికలో పొందుపర్చింది. రాజకీయ నేతలు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు, నిపుణులు, ప్రజా సంఘాలు, ప్రజలు, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించడమేకాక, వారి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. మంత్రివర్గం ఆమోదించిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను, ప్రతిపక్ష నాయకుడు, అప్పటి నీటిపారుదల మంత్రి, ఇతర మంత్రుల అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి అవకాశం కల్పిస్తాం. దీనిపై సభ్యులకు పూర్తి అవగాహన కల్పిస్తాం. త్వరలోనే సభ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను విన్నాకే ప్రభుత్వం ముందుకెళ్తుంది' అని సీఎం చెప్పారు.

**నోటీసులు ఇచ్చి.. వాదనలు విన్న కమిషన్**

'కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భూమిక పోషించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలకు నోటీసులు ఇచ్చి వారికి తమ వాదనలు వినిపించడానికి కమిషన్ పూర్తి అవకాశం కల్పించింది. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత-చేవేళ్లకు గోదావరి నీళ్లు తీసుకుని రావడానికి ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఏడాదిన్నర తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రీడిజైన్ పేరిట ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు స్థలం తుమ్మిడిహెట్టి నుంచి మార్చి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన మూడేళ్లల్లోనే మేడిగడ్డ కుంగడం, అన్నారం, సుందిళ్ల పగలడం జరిగింది. ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయని నిపుణులు నివేదించారు. ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయని సాంకేతిక నిపుణులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గుర్తించి వాటి మీద విచారణ చేశాయి. ఆ విచారణలో ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణలో లోపాలు ఉన్నాయిని తేల్చాయి. దీని మీద పూర్తిస్థాయి విచారణ జరగాలని ఆనాటి ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చాయి. మా పార్టీ నాయకుడు రాహుల్ గాంధీతోపాటు టీపీసీసీ అధ్యక్షుడిగా నేను, మా కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఉత్తమకుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టులను సందర్శించాం. లోపభూయిష్టమైన నిర్ణయాలు, అవినీతి, అశ్రిత పక్షపాతం నిర్లక్ష్య వైఖరి ఎన్నో లోపాలతో కూడుకున్న నిర్ణయాల వల్ల రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయింది' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**అనుకూలమైతే ఒకలా.. లేదంటే మరోలా..**

నివేదికలు తమకు అనుకూలంగా ఉంటే ఒకలా.. లేదంటే మరోలా మాట్లాడడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటేనని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కమిషన్ నివేదికను వారు తప్పుపట్టడం సహజమేనని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ నివేదికనో, ప్రభుత్వ నివేదికనో కాదని, ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరు ఏ రకమైన విశ్లేషణలు చేస్తారన్నది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన బావ (హరీశ్‌రావు) అవినీతి చేశారని, ఇందులో ఎవరెవరు కుమ్మక్కయ్యారో కవిత.. జస్టిస్ చంద్ర ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం వ్యాఖ్యానించారు. కవిత అప్పుడు మాట్లాడకుండా, ఇప్పుడు ఇక్కడ ప్రశ్నించడం ఎందుకని, కోల్‌కతాకు వెళ్లి అడగమనండి అని పేర్కొన్నారు. కమిషన్ నివేదికపై ఊహాజనిత వార్తలు, కల్పనకు అవకాశం ఉండకూడదనే ఏ శషభిషలు లేకుండా అన్ని విషయాలను స్పష్టంగా మీడియాకు చెప్పానన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే రణరంగమే

**దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**తెలంగాణలో అందరికీ రాజ్యాధికారమే నా లక్ష్యం**

**ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద దీక్షలో కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే రణరంగం సృష్టిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తమది రాజకీయ పోరాటం కాదని, బీసీల ఆత్మగౌరవం కోసమే తమ ఆరాటమని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోపాటు ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి బీజేపీ వైఖరిని బయట పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి కవిత సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సోమవారం కవిత ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద 72 గంటల దీక్షకు దిగారు. హరియాణాకు చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ)నాయకుడు అర్జున్‌సింగ్ చౌతాలాతోపాటు వివిధ కుల, ప్రజాసంఘాల నాయకులు కవితకు సంఘీభావం ప్రకటించారు. తెలంగాణలో రాజ్యాధికారంలో అందరికీ వాటా రావాలని, బీసీలకు ప్రాధాన్యం దక్కాలని కవిత డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్‌లో ధర్నా చేస్తాం: బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు కూడా వాటా ఉందన్న అనుమానంతో బిల్లులను ఆపుతున్నామని బీజేపీ చెబుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వాల్సిన అవసరముందని కవిత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోపాటు ప్రత్యేకంగా ముస్లింల కోసం పది శాతం రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం సంతకం చేయకపోతే ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే టైమ్ పాస్ ధర్నాలతో సాధించేదేమీ లేదని, బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతిని కలవడంతోపాటు ఆర్డినెన్స్ ఆమోదంలో గవర్నర్ జాప్యంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని సూచించారు. ఆగస్టు 8 తర్వాత కవిత దీక్ష చేసేందుకు.. పోలీసులు హైకోర్టు ఎదుట సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో కోర్టులపై ఉన్న గౌరవంతో తన దీక్షను విరమిస్తున్నట్టు కవిత ప్రకటించారు. అయితే బీసీ రిజర్వేషన్ల కోసం తన పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**కూకటివేళ్లతో కాంగ్రెస్‌ను పెకిలించాలి: అర్జున్‌సింగ్ చౌతాలా**

కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో సహా పెకిలించాలని ఐఎన్ఎల్‌డీ నాయకుడు అర్జున్‌సింగ్ చౌతాలా పిలుపునిచ్చారు. న్యాయమైన డిమాండ్ కోసం కవిత చేస్తున్న పోరాటంలో తాము భాగస్వాములం అవుతామని ప్రకటించారు.



## జనంలోకి వెళ్దాం.. అసెంబ్లీలో ఎండగడదాం: కేసీఆర్

జరుపుతున్న కేసీఆర్.. సోమ వారం కూడా వారితో సుదీ ర్ఘంగా సమావేశమయ్యారు. బీజేపీ ప్రేరేపిత జాతీయ డ్యామ్ ల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్డీ ఎస్ఏ)ను అడ్డుపెట్టుకొని తయా రు చేయించిన నివేదికపై ప్రజల కు వాస్తవాలు వివరించాలని కేసీఆర్ ఆదేశించినట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి చర్చిస్తామని సీఎం రేవంత్ చేసిన ప్రకటనపై ఈ భేటీలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. గతంలో అధికారపక్షంగా రాష్ట్రంలో సాగునీటి రంగం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రజలకు వివరించినట్లుగానే కమిషన్ విచారణ నివేదికపైనా స్పందించాలని కేసీఆర్ అభిప్రాయపడ్డట్లు తెలియవచ్చింది. ఈ అంశంపై తానే అసెంబ్లీకి స్వయంగా హాజరై వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏ తప్పూ చేయనందునే పీసీ ఘోష్ కమిషన్ విచారణకు తనతోపాటు హరీశ్‌రావు హాజరై వివరణ ఇచ్చిన విషయాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారని... అదే రీతిలో అసెంబ్లీ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసిన విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం వ్యవహరించే తీరునుబట్టి అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై కక్షపూరిత చర్యలకు పాల్పడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా కేసీఆర్ ఈ భేటీలో చర్చించినట్లు తెలియవచ్చింది.

## ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమ స్ఫూర్తి శిబూ సోరెన్ కన్నుమూత

హేమంత్ సోరెన్ సమాచార మాధ్యమాల ద్వారా ప్రకటించారు. తమ ప్రియమైన దిషోమ్ గురూజీ (భూ నాయకుడు) ఇక లేరని, ఇక తాము అంతా కోల్పోయినట్లే అని భావోద్వేగంతో స్పందించారు. ఆయన మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. వయస్సు మీద పడటంతో చికిత్సకు శారీరక వ్యవస్థ సహకరించలేకపోవడంతో మృతి చెందారు. ఇక్కడి ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎకె భల్లా ఓ ప్రకటన వెలువరించారు. బహుళ స్థాయి వైద్య బృందం శక్తివంచన లేకుండా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ప్రశాంతంగా ఈ రోజు చనిపోయారని వివరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఆయన జనాదరణ పొందిన మాస్ లీడర్ అని తమ ప్రకటన ద్వారా నివాళులు అర్పించారు. సోరెన్ 1944 జనవరి 11వ తేదీన జన్మించారు. అప్పట్లో అవిభక్త బీహార్‌లో ఉన్న రామ్‌గగఢ్ జిల్లాలోని మారుమూల నెమ్రా గ్రామంలో సంతాల్ తెగ కుటుంబంలో పుట్టిన ఆయన విద్యాభ్యాసం ఎక్కువగా ఈ జిల్లాలోనే సాగింది. శిబూ రూపీ కిస్కూను పెళ్లి చేసుకున్నారు. ముగ్గురు కుమారులు దుర్గా సోరెన్, హేమంత్ సోరెన్, బసంత్ సోరెన్, కుమార్తె అంజలి సోరెన్. కుమారులు కుమార్తె కూడా జెఎంఎం తరఫున రాజకీయాల్లో ఉంటూ వస్తున్నారు. సోరెన్ 40 సంవత్సరాల రాజకీయ సేవల అనుభవం ఉన్న వ్యక్తి. దేశంలోని పలువురు ప్రాంతీయ నేతలకు స్ఫూర్తిగా నిలిచారు. లోక్‌సభకు ఎనిమిది సార్లు ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు రాజ్యసభ ఎంపిగా వ్యవహరించారు. ఇప్పుడు రెండో దఫా ఎగువ సభ సభ్యుడిగా ఉన్నారు. గిరిజన సంతాల్ తెగకు చెందిన సోరె జార?ండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో జన్మించారు. అప్పట్లో ఈ ప్రాంతం బీహార్‌లో అంతర్భాగంగా ఉండేది. రాజకీయ ప్రయాణం పలు కీలక మలుపులతో సాగింది. వామపక్ష కార్మిక సంఘాల నేత ఎకె రాయ్, కుర్మి మహతో నేత బినోద్ బిహారీ మహతో కలిసి ముందుకు సాగిన ఆయన 1972లో జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం)ను స్థాపించారు. బీహార్ నుంచి తమ గిరిజన సంతాల్ ప్రాంతం విడిపోయేందుకు తమకంటూ ప్రత్యేక ఉనికి చాటుకునేందుకు జెఎంఎం ద్వారా గిరిజనులను పోగుచేసుకుని ఉద్యమం సాగించారు. ఈ క్రమంలో 2000 సంవత్సరంలో జార?ండ్ రాష్ట్రం అవతరించింది. శిబూ సోరెన్ పోరాట స్ఫూర్తి గురించి కెసిఆర్ పలు సందర్భాలలో ప్రస్తావించారు. శిబూ 1980లో తొలిసారిగా దుమ్కా ఎంపి స్థానంలో గెలుపొందారు. అప్పటి నుంచి ఈ జిల్లా పట్టణ కేంద్రం జెఎంఎంకు పెట్టని కోట అయింది. వరుస విజయాల దశలో ఆయనకు ఇక్కడ 2019లో అపజయం ఎదురైంది. ఆయనను అప్పుడు బిజెపికి చెందిన నళిన్ సోరెన్ అత్యధిక ఓట్ల మెజార్టీతో ఓడించారు. సోరెన్ కేంద్ర మంత్రిగా, మూడు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. అయితే ఎప్పుడు కూడా ఆయన పూర్తికాలం అధికారంలో ఉండలేకపోయారు. 2005లో తొలిసారి సిఎం అయ్యారు. అయితే అసెంబ్లీలో బల నిరూపణ చేసుకోలేకపోవడంతో తొమ్మిది రోజుల్లోనే పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. సంకీర్ణ రాజకీయాధికారాల సమీకరణల ఫలితంగా ఆ తరువాత రెండు సార్లు కూడా ఆయన ఎక్కువ రోజులు పదవిలో ఉండలేకపోయారు. కేంద్ర మంత్రిగా కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. 2004లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. అయితే అంతకు ముందటి ఓ కేసులో అరెస్టు వారంట్ ఎదురుకావడంతో పదవికి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. బెయిల్ తరువాత తిరిగి మంత్రి అయ్యారు. అయితే జార?ండ్ సిఎం గా బాధ్యతలు తీసుకోవల్సి రావడంతో కేంద్ర మంత్రి పదవిని వదులుకున్నారు. అయితే పదిరోజులే సిఎంగా ఉన్నారు. తరువాత కేంద్ర బొగ్గు గనుల మంత్రిగా 2006లో నియుక్తులు అయ్యారు. కానీ తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా హత్య కేసులో ఆయన దోషిగా నిరూపితం కావడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. అప్పట్లో ఓ కేంద్ర మంత్రి దోషిగా నిర్ధారితం కావడం తొలిసారి అయింది. తరువాత ఈ కేసులో ఆయన నిర్దోషి గా బయటకు వచ్చారు.



# రెండున్నర గంటల పాటు దంచి కొట్టిన వాన..

చేతులు దాటింది. ట్రాఫిక్ పోలీసులతో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది శ్రమించినా వాహనచోదకుడిని నరకం తప్పలేదు. నగర వ్యాప్తంగా దాదాపు 140 ప్రాంతాల్లో ఉన్న వాటర్ లాగింగ్ ఏరియాల కారణంగా రోడ్లన్నీ చెరువులుగా మారాయి. వర్షానికి రోడ్లన్నీ నీళ్లు నిండటంతో ఏది గొయ్యే, ఏది రోడ్డో అర్థంకాక వాహనచోదకులు తమంతట తామే వాహన వేగాలను తగ్గించుకున్నారు. దీంతో ఎక్కడికక్కడ రహదారులపై వాహన శ్రేణులు నిలిచిపోయాయి. కీలక మార్గాల్లోనూ అత్యంత నెమ్మదిగా ముందుకు సాగాయి. నాగోల్-మెట్టుగూడ, సికింద్రాబాద్-బేగంపేట్, ఎల్బీనగర్-చాదర్‌ఘాట్, ఎంజే మార్కెట్-నాంపల్లి, పంజగుట్ట-కూకట్‌పల్లి, పంజగుట్ట-మాసబ్‌ట్యాంక్, లక్డీకాపూల్-మెహదీపట్నం ప్రాంతాల్లో వాహనాలు భారీగా ఆగిపోయాయి. రోడ్లన్నీ జామ్ కావడంతో గంటల తరబడి వాహనాలు రోడ్ల పైనే ఉండిపోయాయి. కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా వెళ్లే దారిలోనూ ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

**స్వయంగా రంగంలోకి దిగిన హైడ్రా కమిషనర్...**

సోమవారం నాటి పరిస్థితుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా రంగంలోకి దిగారు. కేవలం గంట వ్యవధిలో ఏకంటా ఏడు నుంచి ఎనిమిది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షం పడే అవకాశం ఉందని రెండు గంటల ముందుగానే సమాచారం అందుకున్న హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో ఉండే అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆయన కూడా స్వయంగా ముంపు ప్రాంతాలకు వెళ్లారు. లక్డీకాపూల్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఎక్కడైనా వరద ముప్పు ఉంటే హైడ్రా కంట్రోల్ రూమ్‌కు (9000113667) ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు**

**మహేశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి కొండబాల**

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇందుకోసం అందరం చేయి చేయి కలిపి పనిచేద్దామని కోరారు. సోమవారం గాందీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ల సమక్షంలో ఖమ్మం జిల్లా మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావుతో పాటు పలువురు మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండబాలకు పార్టీ కండువా కప్పిన పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి భట్టి మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, వారి అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు అన్ని విషయాలపై అవగాహన కలిగిన కొండబాల లాంటి నేతలు పార్టీలోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కొండబాల తన సొంత ఇంటికి తిరిగి వచ్చారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వరరావుతో పాటు ఖమ్మం జిల్లా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హస్తిన బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ : బిసి రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు హస్తినలోనూ మహా ధర్నా నిర్వహించాలని సంకల్పించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక రైలు సోమవారం బయలుదేరింది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక రైలుకు పచ్చ జెండా ఊపారు. ఈ ప్రత్యేక రైలులోనే కాంగ్రెస్ నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా వెళ్ళడం గమనార్హం. కాగా సోమవారం సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉండడం వల్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులూ మంగళవారం ఢిల్లీ వెళ్ళనున్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో ఆలేరు వరకు వెళ్ళి వెనుదిరిగారు. మహేష్ కుమార్ గౌడ్ కూడా రైలులోనే వెళ్ళాలనుకున్నా, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు కాంగ్రెస్‌లో చేరనున్నందున ఆయన గాంధీ భవన్‌కు తిరిగి వచ్చారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో హస్తినలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని తొలుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయించారు. 5న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొంటారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ తదితరులు ఈ ధర్నాలో పాల్గొంటారు. ఢిల్లీ దద్దరిల్లేలా మహా ధర్నా నిర్వహించాలని నిర్ణయించిన కాంగ్రెస్ ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. 6న పార్లమెంటులో బిసి బిల్లుకు వాయిదా తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీలతో ప్రతిపాదించాలని, 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం సమర్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. బిసిలకు రిజర్వేషన్లు సాధించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కాగా సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది.

# ఇది రైతు ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వం

రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్నారని సోమవారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్వాకం కారణంగా పొలంలో ఉండాల్సిన రైతులు ఎరువుల దుకాణాల ముందు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ రైతులు ఎరువుల కోసం క్యూ లైన్లు కట్టిన దాఖలాలు లేవని చెప్పారు. యూరియాపై ప్రభుత్వ సమీక్షలు లేకపోవడం, కేంద్రం, రాష్ట్రం మధ్య కొరవడిన సమన్వయం మూలంగా రాష్ట్రంలో ఇప్పుడు యూరియా, డీఏపీ కొరత ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం ఎరువుల కొరత రాకుండా ఏప్రిల్, మే నెలలో ఉత్తరాది రాష్ట్రాల్లో డిమాండ్ లేని సమయంలోనే నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్‌కు ఆర్థిక సహాయం అందించి జూన్ నెల నాటికి 3 నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నులు, డీలర్ల వద్ద మరో 3 లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండేలా చూసుకునేదని గుర్తు చేశారు. అదే నేడు ప్రభుత్వ సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమని కేటీఆర్ పేర్కొన్నారు.



**అనారోగ్యంతో చేనేత కార్మికుడు సీత యాదగిరి మృతి**

**మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**



పోచంపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికుడు సీత యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, సీత యాదగిరి వారి కుమారులను సీత నరసింహ, సీత గాంధీ, భాస్కర్, భవాని శంకర్ లను పరామర్శించి, సీత యాదగిరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో సీతా యాదగిరి బంధుమిత్రులు పోచంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మద్దలమ్మ ఆలయానికి 25 వేల విరాళం అందించిన పిల్లలమర్రి మధుసూదన్

### శాశ్వత సభ్యత్వ శిలాఫలకం ప్రారంభించిన ఆలయ కమిటీ సభ్యులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి మధుసూదన్ 25000 /వేల రూపాయలు గుడికి విరాళంగా అందజేశారు అలాగే శాశ్వత సభ్యత్వ శిలాఫలకం ప్రారంభించారు. మధుసూదన్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మద్దెలమ్మ ఆలయానికి సంబంధించి ఏమైనా కార్యక్రమాలకు నా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, అధ్యక్షులు గుర్రం నర్సింహా, ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, గోశిక అంజయ్య,గోశిక రవి, కందగట్ల ఆనంద్, పిల్లమర్రి యాదగిరి, సుంకి రవికుమార్, పిల్లలమర్రి యాదగిరి, కర్నాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సమాజం సహించదు.. సీఎం వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి కౌంటర్

### నిబద్ధతతో పని చేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా పూర్తి మద్దతు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప అవమానించడం సబబు కాదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదట్నుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉందని తెలిపారు. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమేనని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని ఆయన హెచ్చరించారు. రాబోయే పదేళ్లు తానే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించిన వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ... కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్ ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరని ఎక్స్ లో పేర్కొన్నారు.నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మరోసారి యూట్యూబ్ జర్నలిస్టుల మీద రేవంత్ రెడ్డి నోరుపారేసుకున్నారు. యూట్యూబ్ జర్నలిస్టులను చూస్తే చెంప పగలగొట్టాలని అనిపిస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయ పార్టీల కోసం ముందుకొ



## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ

### ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీకి సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి 109 మంది లబ్దిదారులకు స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించి పేదల సొంతింటి కలలు నెరవేరుస్తున్న గొప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని అన్నారు. గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని కాలం గడిపి నిరుపేదలను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలను అన్ని విధాల ఆదుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కోట బురుజులు వాటి స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు.

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 4 : చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులు కోనేరును కాపాడాలని మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలంలో చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరసిల్లున కోట బురుజుల స్థలాలు ఈరోజు అన్యాక్రాంతం అవుతు అక్రమ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని వాటిని రక్షించి ప్రభుత్వ అధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పిర్యాదు చేశారు.సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు. కోట బురుజులకు సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమద్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్, అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు, దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎః డి మౌలానా,భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

## అబద్దాలు మానుకో కల్వకుంట్ల సంజయ్

### పోలీసులను కార్యకర్తల వాడుకున్నది మీ తండ్రి కొడుకులు



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 4 : పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎక్స్ వేదికగా ఆరోపించడం ఈ విషయంపై డిజిపి కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలపడం విడ్డురంగా ఉందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ప్రజా ప్రభుత్వంలో అందరికీ స్వేచ్ఛను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వ లాగా అక్రమ అరెస్టులు నిర్బంధాలు ప్రజా ప్రభుత్వం చేపట్టడం లేదని అన్నారు.మీ ప్రభుత్వం లో అప్పటి ప్రతి పక్ష నాయకులు అయిన మా నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు గార్లను కాళేశ్వరం ప్రాజెక్టు చూడటానికి వెళ్లిన అడ్డుకున్నది మీ ప్రభుత్వం కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసారని ఆయన గుర్తు చేశారు.కోరుట్ల ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజల్ని పక్కదోవ పట్టించడం కోసం లేనిపోని ఆరోపణలు ప్రభుత్వం పై చేయడం మానుకోవాలన్నారు యూరియా పంపిణీకి జింక్ కొనుగోలుకు ముడిపెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులను పెడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సుమారు 2166 మెట్రిట్ టన్నుల యూరియాను అధికంగా జూలై 31 నాటికి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిజంగానే పోలీసు వ్యవస్థను వాడుకోవాలనుకుంటే మీ బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు ఇప్పటికైనా అబద్ధాలు మానుకొని అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు.

## ప్రతి గ్రామంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లు

### - ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా సుంకిరెడ్డి




కల్వకుర్తి ఆగస్టు 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామాలలో ఏర్పాటు చేయనున్న"సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్"లను ఉద్దేశించి వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యంఆరోగ్యవంతమైన కల్వకుర్తికై ప్రతి గ్రామానికిసుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా విద్య - వైద్యం - ఉపాధి రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని,మా సంకల్పం ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి,ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగాచూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తూ,మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లనుప్రముఖ వన్ మెడి హబ్ అనే సంస్థతో కలిసి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని,ఈ సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలుప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం, పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి,వాటిని అడ్డుకోకునే, సూచనలు సలహాలు,ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి,వారిని చైతన్య పరచడం,సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగాఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని,ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని,ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిలిరుబిన్,కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్,గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం, యూరియా,షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి,వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజున ప్రారంభించబోతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్,వెల్దండ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోపూజ



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 4 : కోరుట్ల మండలం సంగం గ్రామంలో సోమవారము రోజున శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్, మాట్లాడుతూ సంగమేశ్వర దేవాలయం అతి పురాతనమైన దేవాలయం ఈ ప్రక్కన గంగానది పారడము అట్టి నదిలో స్నానాలు చేయడము మరో ఇది సంతానం కాని వారు ఈ నదిలో అలా తెప్ప అని తిప్పతీయించడం వారికి సంతానము కలగడం తన అనంతరం కూడా ఈ నదిలో తిప్పతీంచడం సంగమేశ్వర దేవస్థానము నాకు పక్క వాళ్ళు ఇతర జిల్లాల వారు చాలామంది ఆదిలో గంగ స్నానం చేసి స్వామివారిని దర్శించుకుని వారు కోరిన మొక్కులను తీర్చుకుంటారు ఇంతటి విశిష్ట కలిగిన సంగమేశ్వర దేవస్థానంలో గోపూజ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉన్నదిశ్రీ వల్లభ చారిటబుల్ గోమాత విశిష్టత తెలుపుతూ గ్రామంలో గోమాతను పూజించాలని తెలుపుతూశ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకుపల్లి రాజేష్ బాబు హైకోర్టు సీనియర్ న్యాయవాది పిలుపు మేరకు ఈ గ్రామంలో ప్రతి మండలంలో కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము ప్రతి గ్రామంలో గోమాత పూజించబడాలని కోరడం జరిగినది జిల్లా అధ్యక్షులు ముక్క దాము, మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే సంగమేశ్వర దేవస్థానాన్ని ప్రతి భక్తుడు దర్శించుకోవాలని కోరాడు కోరుట్ల ఇన్చార్జి ఆడవాళ్ళ ప్రభాకర్, మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మా విధంగా గో పూజలు నిర్వహించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవ రెడ్డి,చంద్రరావు దేవన్న, మరియు జిల్లా ఉపాధ్యక్షులు పంపటం మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్ కోరుట్ల ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ప్రతి శుక్రవారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఉచిత వైద్య ఇన్చార్జి ఎడెల్లి రాజారాం సంఘం గ్రామప్రజలు పలువురు పాల్గొన్నారు.



### పలు దేవాలయాలకు విరాళాలు అందజేసిన కృష్ణ మూర్తి చారి..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రామచంద్రపురం మండలంలో ఆదివారం పలు దేవాలయాలలో జరిగిన బోనాలు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున నల్ల పోచమ్మ తల్లి బోనాల కొరకు 15, 116 రూపాయలు, కనకదుర్గ సేవా సమితి తొట్టెల ఊరేగింపు కొరకు 5000 రూపాయలు, బొంబాయి కాలనీ పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు, కాచిరెడ్డిపల్లి తొట్టెల మరియు ఫలారం బండి కొరకు 3000 రూపాయలు, దుర్గామాత బోనాల కొరకు 3000 రూపాయలు, శ్రీనివాస్ నగర్ కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు, బొంబాయి కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు,శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపి, అందరూ బాగుండాలని, మంచిగా వర్షాలు పడాలని, అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.




### తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం

మిర్యాలగూడ ఆగస్టు 4:- (వార్త మిర్రర్) తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలోని 1,2,3,4 అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగాసోమవారం తల్లిపాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించి, నూతనంగా చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. బిడ్డకు మొదటి గంటలో పసుపు పచ్చని రంగులో వచ్చే వ్యాధి నిరోధక శక్తి ఉన్న ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు పట్టాలన్నారు. పాటించవలసిన పరిశుభ్రతను గురించి, బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్ గురించి వివరించటం జరిగింది 8వ నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలని నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. అలాగే 6 నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి 2 సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ రామంజమ్మ లలితమ్మ రజిత హెల్పర్లు లక్ష్మి తల్లులు పావని కృష్ణవేణి మాధవి లావణ్య నీలిమ శ్రీలత రాధ పాల్గొన్నారు.



## తల్లి మర్రిపాలు వ్యాధి నిరోధక టీకా గా పనిచేస్తుంది

మిర్యాలగూడ ఆగస్టు 4:-( వార్త మిర్రర్) తల్లికి బిడ్డ పుట్టిన గంటలోనే ఇచ్చే ముర్రు పాలు వ్యాధినిరోధక టీకాగా పని చేస్తుందని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పిఓఆర్.మమత సోమవారం మిర్యాలగూడ మండలం చిల్లపురం సెక్టార్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముర్రుపాలపై సమాజంలో ఉన్న మూఢనమ్మకంపై అవగాహన కల్పిస్తూ పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు పట్టాలన్నారు. పాలు పట్టడంలోనే తల్లికి బిడ్డ కోసం పాల ఉత్పత్తి ఆధారపడి ఉంటుందని, తల్లి బిడ్డకు పాలు పట్టే విధానం, బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్, 8నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు. ఆరు నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి 2 సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలోఎంపీడీఓ ఎం. శేషగిరి శర్మ, మాజీ సర్పంచ్ బి.వెంకటరమణ చౌదరి, సూపర్వైజర్ , ఆర్.వాణి అంగన్వాడీ టీచర్లు వి దుర్గాభవాని, శంకరమ్మా, సక్కుఅంగన్వాడి హెల్పర్ మంగ, ఆరోగ్యశాఖ రూప ,జయరాణి, రెహానా, శ్రీనివాస్ ఆశాకార్యకర్త కుమారి, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

### ::: మాజీ సర్పంచ్ దోనూర్ జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపూర్,ఆగస్టు4,( వార్త మిర్రర్) :సంస్థాన్ నారాయణపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయనకు షాల్వ కప్పీ,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మండల అధ్యక్షులు శ్రీను నాయక్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ,వీరమల్ల వెంకటేష్ గౌడ్,ఈసం స్వామి,శేఖర్ రెడ్డి,రెడ్యా నాయక్,మెరుగు గిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 04( వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి. సంస్థాన్ నారా యణపూర్ సర్వేల్ నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా మానవత్వానికి మారుపేరు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సిలివెరు లింగస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడంతో పాటుతన పిల్లలను గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత స్వయాన తానే తీసుకుం టానని. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని హామీ ఇచ్చిన మహానుభావుడు చలమల్ల కృష్ణ రెడ్డి పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ఉండుకుంటు ప్రజలకు అన్ని విధాలుగా సేవ చెయ్యడమే తన అంతిమ లక్ష్యం అని సూచించారు దానితో పాటు ప్రభుత్వం నుండి మృతి చెందిన కుటుంబానికి వర్తించే పథకాలు అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు కార్యక్రమంలో శ్రీరామోజు హరికుమార్ చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం బోయ నరసింహ ఎల్లంకి నరేష్ గౌడ్ పగిళ్ల శ్రీను సికలమెట్ల అనిల్ కాట శ్రీశైలం యాదవ్ చర్ల కృష్ణ సిలువేరు నవీన్ సిలువేరు శివ సిలివేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు




## 13 న చేయూత పెన్షన్ దారుల

## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్)04:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం లోని స్థానిక రహదారి బంగ్లా లోఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం కుముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కులపోరాటసమితి,చేయూత పెన్షన్దారులహక్కుల పోరాటసమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 2007 నుండి మనవీయ కోణం లో పెన్షన్ పెంపు కోసం ఉద్యమాలునిర్మించిఫలితాలు రాబట్టడం జరిగిందని దశల వారీగా వి ఎచ్ పియస్ఎమ్మార్పియస్ చేసిన పోరాటాల తోనే పాలక వర్గాలు పెన్షన్ లు పెంచడం జరిగిందని ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియం లో చేయూత పెన్షన్ దారుల గర్జన వి ఎచ్ పి యస్, ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని పెన్షన్ లు పెంపు కోసం చేయూత పెన్షన్ దారులు గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలిరావాలనిపిలుపునిచ్చారు.ఈసమావేశంలోఎమ్మార్పియస్ తొలితరంనాయకులుజాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ

వికలాంగుల,వృద్దాప్య,వితంతువులు,ఒంటరి మహిళల, గీత కార్మిక, చేనేత కార్మిక, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లోడిధనుంజయ్య గౌడ్,సందేపల్లి రాంనర్సయ్య మాదిగ,పర్రె రమేష్ మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ,గ్యార సోమయ్య మాదిగ, గ్యార సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలి

### జర్నలిస్ట్ ల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

### ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలి





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 4 ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాయికల్ మండల శాఖ %ళి%రాయికల్ మండల ప్రెస్ క్లబ్ %రి% ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రెస్ మిత్రుల ప్రజల సౌకర్యర్థం జెఎసి ప్రెస్ క్లబ్ భవనానికి భూమి కేటాయించాలని మరియు జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కు, జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ కి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు వినతి పత్రాలు సమర్పించనైనది. రాయికల్ మండల వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తు, ప్రజల సమస్యల పరిష్కకరంతోపాటు ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్తు నిస్వార్థ సేవ చేస్తున్నా వివిధ మీడియా ఛానల్స్, పత్రికల రిపోర్టర్ లకు రాయికల్ పట్టణంలోని గతంలో డబుల్ బెడ్ రూమ్ లకు ప్రతిపాదించిన దాదాపు రెండు ఎకరాలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జర్నలిస్ట్ కాలనీకి కేటాయించి రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ లు, జూనియర్ జర్నలిస్ట్ లను అర్హత ప్రాతిపదికన గుర్తించి వారి పేరున విడి విడిగా భూమి పట్టాలు మంజూరు చేసి అట్టిభూమిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రత్యేక చొరవతో జర్నలిస్ట్ లకు ఇండ్లు కట్టించి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా అందరూ సానుకులంగా స్పందించి తమ వంతుగా నిబంధనలు అనుసరించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమంలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్, సయ్యద్ రసుల్, మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్, మహమ్మద్ షాకీర్, మాలావత్ వెంకటేష్ , వై కిరణ్ రావు, తిరుమల శంకరయ్య, బొమ్మకంటి అనిల్, చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ చొరవతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చౌక ధరకు సిమెంట్,

### చౌకగా ఇసుక అందించేందుకు యత్నం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ ఆగస్టు 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై భారం పడకుండా చౌక ధరపై సిమెంట్ లభించే విధంగా సిమెంట్ పరిశ్రమల యాజామాన్యాలను బిఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోరినట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు.సోమవారం సాయంత్రం సబ్ కలెక్టరేట్ సబ్ కలెక్టర్ ఛాంబర్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బై పాస్ రోడ్డు సమీపంలో ఈనెల 7న సాండ్ బజార్ ను తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ మిశ్రా ప్రారంభించనున్నారని తెలిపారు. ఒక టన్ను ఇసుక రూ.1,250 రూపాయలకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు సాండ్(డంపింగ్) బజార్ నుంచి ఇసుకను తీసుకొని వెళ్లాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని అదాని సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో 3,500 మంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, దాంతోపాటు నియోజకవర్గ పరిధిలో వికలాంగులకు ఒంటరి మహిళలకు మరో 1,500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం సాధ్యమైన తక్కువ ధరకు సిమెంట్ అందించేందుకు గాను ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిశ్రమ ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. ఒక్కొక్క ఇందిరమ్మ ఇంటికి సుమారు 225 సిమెంట్ బస్తాలు కావాల్సి ఉంటుందని, 5 వేల ఇందిరమ్మ ఇండ్లకు సుమారు 13 లక్షల సిమెంట్ బస్తాలు సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఒక సిమెంట్ బస్తా ఉత్పత్తి ధరకే, రవాణా చార్జీలు చెల్లించే విధంగా ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల ఏడులోగా సాండ్ డంపింగ్ ప్రారంభించి సమయంలోనే తక్కువ ధరకు సిమెంట్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశించారు. అందుకు గాను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ యాజమాన్యం పేర్లతో పత్రాలను అందజేశారు. నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని కోరినట్టు తెలిపారు. అదాని సిమెంట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ స్థానిక పరిశ్రమ ప్రతినిధులు తమ యాజమాన్యానికి ఈ విషయాన్ని తెలియజేసి అతి త్వరగా సిమెంట్ అందించే విధంగా తమ వంతు కృషి చేస్తామని ప్రతినిధులు తెలిపారు. అదాని సిమెంట్స్ హెడ్ సుబ్బులక్ష్మణ్, అల్ట్రా టెక్ సిమెంట్ ప్రతినిధులు వి. శ్రీను, మహేష్ కుమార్, ఆర్డబ్లుఎస్ డిఇఇ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఢిల్లీ బీసీ పోరుబాటకు భారీ ఎత్తున బయలుదేరిన బీసీ రాజ్యాధికార సమితి నాయకులు

### దాసు సురేశ్ ఎ అధ్యక్షులు.. బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధనకు అవసరమైన రాజ్యాంగ సవరణ, తెలంగాణ బీసీ బిల్లుల అమోదం కొరకై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకు పెద్ద ఎత్తున బిసి రాజ్యాధికార సమితి నాయకులు బయలుదేరారు.. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు వాకిటి శ్రీహరి తదితరులతో కలిసి సుదీర్ఘంగా ముచ్చటించారు.సామాజిక న్యాయ సాధనే ధ్యేయంగా అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందేవిధంగా రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న కృషిని దాసు సురేశ్ సమావేశంలో అభినందించారు.. దేశంలోని ప్రధాన పార్టీలు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సామాజిక న్యాయ అజెండాను ఎత్తుకోవాల్సిన అనివార్య పరిస్థితులు నెలకొన్నాయనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన కులగణన,ఇటీవల నిర్వహించిన పాదయాత్ర దేశరాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు అవకాశాలను కల్పించే గేమ్ చేంజర్ గా మారిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ లకు వివరించారు.అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం, బీసీలకు సామాజిక న్యాయం సాధనతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.దేశంలోని ప్రధాన పార్టీలు వారి వారి రాజకీయ జెండాలను పక్కనపెట్టి సామాజిక న్యాయ సాధన ఎజెండాను ఎత్తుకోవాల్సిన అనివార్యత సృష్టించడంలో బీసీ రాజ్యాధికార సమితి కీలక పాత్రను పోషించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేందర్ గౌడ్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్ ,స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయి కిరణ్, వంగ రవి యాదవ్ శ్రీనివాస్ యాదవ్, గోనె ఎల్లప్ప, ఏలె బాలకృష్ణ, నాగభూషణం, రాజేష్ పాల్గొన్నారు.

## ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు భవన నిర్మాణాలను త్వరితగతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ ఆగస్టు 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి అదనపు నూతన భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వినియోగంలో తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆసుపత్రి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మిర్యాలగూడ ఆస్పత్రికి 160 కేవి జనరేటర్ మంజూరైనందున రెండు నెలల్లో జనరేటర్ ను ఆసుపత్రిలో నెలలోపు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ ను ఆదేశించారు .అలాగే ఆసుపత్రి స్థాయి వంద పడకల నుండి 200కు పెరిగినందున ఏడుగురు అదనపు సానిటేషన్ సిబ్బంది ఆసుపత్రికి మంజూరు కాగా, వారిని నియమించుకోవాలని సూచించారు.సోమవారం సాయంత్రం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది, ఓపి రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. ఆస్పత్రికి వస్తున్న డయాలసిస్ పేషెంట్లు, నిర్వహిస్తున్న సర్జరీలు, ఆసుపత్రిలో ఇబ్బందులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణంలో భాగంగా పెండింగ్ లో ఉన్న 4 కోట్ల 50 లక్షల రూపాయల బిల్లులను త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆమె తెలిపారు. రోగులు వచ్చినప్పుడు కాజువాలిటీ లో డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి ద్వారా ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లతోపాటు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.కాగా జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత నెల 250 సర్జరీలు నిర్వహించడం జరిగిందని, దీంతోపాటు, 20 మేజర్ సర్జరీలు చేశామని, మోకాలు చిప్పల మార్పిడి, హిప్ మార్పిడి చికిత్సలు 20 వరకు నిర్వహించడం జరిగిందని, వివిధ అంశాలలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని, అంతేకాక లక్ష్య పథకానికి కూడా ఈ ఆసుపత్రి ఎంపికైనట్లు తెలిపారు. ఆస్పత్రి వైద్యులతో జిల్లా కలెక్టర్ సమావేశమై ఆసుపత్రి ద్వారా అందించాల్సిన మెరుగైన వైద్య సేవలపై చర్చించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ , ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ సమరద్ శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, ఆసుపత్రి డాక్టర్లు మాధవ్ కుమార్, జగేందర్ ఉన్నారు.

### మళ్ళీ ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సాధ్యం..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 04 : చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన చెంచల మంజుల భర్త జగన్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తనంతరం మాట్లాడుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి పేదవాళ్లందరికీ ఇందిరమ్మ వస్తాయని అన్నారు. మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చీమ్ముల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య,బౌత్ కన్వీనర్ గంధం ఆంజనేయులు,తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్కురి యాదయ్య, మంటిపల్లి రాజు, పరిదం సురేష్, బాతరాజు నర్సింహా, చెంచల నాగేశ్వరావు చెంచల పరమేష్,చెంచల శంకర్,మంటిపల్లి నర్సింహా, చిరుకూరి రంగారెడ్డి పరిదం రమణ, వర్కురి బాను మంటిపల్లి రమేష్, మంటిపల్లి లోకేష్,కంకణాల సాయి గంధం లింగస్వామి ఏర్పుల దను, పగడాల సతీష్ లి మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు చెంచల నాగమ్మ లియువజన కాంగ్రెస్



## ఇటిక్యాల లో గంగాదేవి ఆలయ నిర్మాణ భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 4 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున చింతల చెరువు కట్టపై గంగాదేవి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.. పండితులు రాంగోపాల్ ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, ఉత్కం సాయ గౌడ్, సామల్ల వేణు, కొమ్ముల ఆది రెడ్డి, నీరటి శ్రీనివాస్, పోతవేణి రాజేందర్ గౌడ్, కొల్లూరు వేణు, కదార్ల చంద్రశేఖర్, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, రొట్టె శ్రీధర్, కోడిపెల్లి స్వామి రెడ్డి, చంద్రకంటి రవీందర్, నేతల సోమయ్య, గంగపుత్ర అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాదం పై చెల్లించిన మాజీ ఎమ్మెల్యే

### - గుర్కా జయపాల్ యాదవ్

కల్వకుర్తి ఆగస్టు 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామానికి చెందిన ఎండి మైమూద్ గ్రామపంచాయతీ లైన్మెన్ గా పనిచేస్తున్నాడు. సోమవారం కాటన్ మిల్ మైసమ్మ దగ్గర స్కూటీ పై వెళ్తున్న తరుణంలో ఇసుక టిప్పర్ ఢీ కొట్టడంతో స్వల్ప గాయాలవడంతో అటుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెల్లించి సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వ్యక్తిని పరామర్శించి వెంటనే అంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు.రోడ్డుమీద వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ప్రయాణికులకు సూచనలు ఇచ్చాడు. తన వెంట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీశైలం గుప్త, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్,మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు జంగయ్య, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బావుండ్ల మధు ఠాగూర్ భగత్ సింగ్ సింగిల్ విండో డైరెక్టర్ జంగయ్య ఠాగూర్ భగత్ సింగ్ బళ్లారి శ్రీను గోపాల్ రవి,వెంకటేష్ ఉన్నారు.



## ఈ నెల 7న చేనేత కళాకారులకు సన్మానం...

### రంగారెడ్డి జిల్లా పద్మశాలి అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత...

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ చేనేత కన్వీనర్, రంగారెడ్డి జిల్లా పద్మశాలి అధ్యక్షులు బొమ్మ రఘురామ్ నేత ఆధ్వర్యములో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఆగస్ట్ 7 వ తేదీన ఆటో నగర్ లోని కర్నాటి గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు మీడియా సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా రఘురాం నేత మాట్లాడుతూ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులు, జాతీయ చేనేత అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రామ్ చందర్ రావు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి చేనేత కార్మిక సంఘాలు, కళాకారులు, పద్మశాలి సంఘాలు, యువజన సంఘాలు పాల్గొని చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి ఉపాధ్యక్షులు పెద్ది జగదీష్ నేత, పులగం రాములు నేత, వేముల రాము నేత, పొట్టబత్ని జ్ఞానేశ్వర్, చేరిపల్లి ప్రభాకర్ నేత, జెల్ల నరేందర్ నేత, బొమ్మ దశరద నేత, శివ నేత తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఏ ను కలిసిన నూతనంగా ఎన్నికైన పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 4 : జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో కలిసిన నూతనంగా ఎన్నికైన రాయికల్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, కోశాధికారి ఆడెపు నరసయ్య, నాయకులు మోర రామ్మూర్తి ,అనుమల్లా చంద్ర తేజ, దాసరి శ్రీనివాస్ ,కట్టేకోల భాస్కర్ ,తాటిపాముల విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలనే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ధర్నా

### పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్) ఆగస్టు04:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లపై ఢిల్లీలో కాంగ్రెస్ పోరుబాటకై ఈరోజు చర్లపల్లి నుండి ఢిల్లీకి ప్రత్యేక రైల్లో బయలుదేరిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వాకటి శ్రీహరి భువనగిరి పట్టణంలో ఘన స్వాగతం పలకడం జరిగిందిఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూబీసీ రిజర్వేషన్ల తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు తీసుకురావడానికి ఢిల్లీ జంతర్మంతర్ వద్ద ఈనెల వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ధర్నా చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీల రిజర్వేషన్ల పైన మొదటి నుంచి బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారని బీసీల పట్ల బీజేపీ పార్టీకి ప్రేమ గాని ఆదరణ లేదని విమర్శించారు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పట్ల కిషన్ రెడ్డికి ఎందుకు ఇంత వ్యవస్థ అని సూటిగా ప్రశ్నిస్తున్న అని చెప్పారు ముస్లిం సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధనకై 1200 మందితో బీసీ నాయకులతో ప్రత్యేక ట్రైన్ ద్వారా ఈరోజు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఢిల్లీకి వెళ్తున్నామని అన్నారు బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్డ్ మోడల్ గా మారిందన్నారు బీసీ బిల్లు రాష్ట్ర గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ పిట్టల బాలరాజ్ అతహార్ రాచమల్ల రమేష్ డాకూరి ప్రకాష్ సాల్వేర్ ఉపేందర్ ఈరకర్ శ్రీనివాస్ దాసరి మధు రషీద్ హరిరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

### అధ్యక్షునిగా కర్నాటి శ్యాంప్రసాద్,



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 04 చౌటుప్పల్ క్లాత్ & రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దగ్గర జిల్లా చంద్రయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షునిగా కర్నాటి శ్యాంప్రసాద్,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యదర్శిగా సుంక్కి గణేష్, కోశాధికారిగా మసరం యాదగిరి, నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ. చౌటుప్పల్ లో కరోనా తరువాత వ్యాపారంలో సమతుల్యత లోపించి చిరు వ్యాపారులు వ్యాపారం చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చేనేత, క్లాత్ అండ్ రెడీమేడ్ వస్త్రాలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జిఎస్టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ లోని వస్త్ర వ్యాపారుడు ఎదురుకుంటున్న సమస్యలపై అడగడానికి ముందుంటానని అన్నారు.వస్త్ర వ్యాపారులు ఎంతో నమ్మకం తోటి నన్ను అధ్యక్షునిగా ఎందుకున్నందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.నూతన ఉపాధ్యక్షులుగా పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శిగా పున్న రామకృష్ణ,గౌరవ సభ్యులుగా బాష్పాల జగదీష్,గంజి రవి,రావుల ముత్యాలు,గౌరవ సలహాదారులుగా.గోశిక స్వామి,తడక నరసింహ,పున్న సత్యనారాయణ, పిల్లలమరి అశోక్,జిల్లా బిక్షం,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో వస్త్ర వ్యాపారులు,లగ్గోని శ్రీనివాస్,ఉప్పల లింగస్వామి,గోశిక కరుణాకర్,గోశిక పాండు, దేవులపల్లి గణేష్,జిల్లా శంకర్,పుట్ట బత్తిని రవి, లోక విష్ణు,దొంత మల్లేష్,ఇమ్మడి కిషోర్, ములుగు లక్ష్మయ్య, ఉబ్బు బిక్షపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర నేడు మిర్యాలగూడకు

### ఎస్ఎఫ్ఐ నేత జగన్ నాయక్



మిర్యాలగూడ , ఆగస్టు 4:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 6 నియోజకవర్గాలు 26 మం డలాలను తాకుతూ మిర్యాల్గుడకు ఈ నెల 5న మిర్యాలగూడ రానున్నడని ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు ఎం. జగన్ నాయక్ తెలిపారు. సంక్షేమ హాస్టల్లో, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి ఎండకు ఎన్నుకుంటూ వానకు తడుచుకుంటూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలని ఒక దృఢ సంకల్పంతో సాగుతున్న సంఘర్షణ సైకిల్ యాత్ర 5న మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో వస్తున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంఘర్షణ సైకిల్ యాత్రకు మద్దతుగా నిలవాలని సైకిల్ యాత్రలో వచ్చిన సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు మద్దతుగా నిలిచి విద్యార్థి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య



మిర్యాలగూడ,ఆగస్టు 4:-( వార్త మిర్రర్) మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందిన కారు డ్రైవర్ గా పనిచేస్తున్న కేశ బోయిన కార్తీక్ (26) ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలస్యం గా గమనించిన కుటుంబ సభ్యులు కిందికి దించేటప్పటికి మృతి చెందాడు. మృతుడు కార్తీక్ దామరచర్ల మండలం బొత్తల పాలెం గ్రామానికి చెంది, ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న ఓ బాలికను ప్రేమించాడని, అది ఇష్టంలేని బాలిక తల్లి ఇటీవల మృతుడు కార్తీక్ పై ఫోక్సో కేసు కూడా పెట్టిందని సమాచారం. ఈ కేసులో బెయిల్ పై బయటకు వచ్చిన కార్తీక్ ప్రేమించిన అమ్మాయి దూరం అవుతుందన్న మనస్తాపంతో కొద్దిరోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా, సకాలంలో కుటుంబ సభ్యులు కాపాడారు. ఆదివారం ఫ్రెండ్ బర్త్ డే పార్టీకి వెళ్లిన సందర్భంగా సదరు బాలికకు ఇష్టం లేని పెళ్లి చేసేందుకు ఆమె కుటుంబం ప్రయత్నిస్తుందని తెలియడంతో మనస్థాపానికి గురైనాడని, ఇదే విషయంలో వేణుగోపాల స్వామి, చింటూ అనే వ్యక్తులు బెదిరించడంతో తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి సుజాత ఒన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## ఓబీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలి... డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 4 (సాక్ష్యం) ఓబీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఓబీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భారీ ఎత్తున బీసీ సంఘాలు తరలివెళ్ళాయి. తరలి వెళ్తున్న బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ లో టిపిసిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులు పై ఆకస్మికం గా తనిఖీ చేసిన..జిల్లా కలెక్టర్ హనుమంత రావు

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 04

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులు పై ఆకస్మికం గా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇటుక, సిమెంట్, స్టీల్,ఇసుక,ధరలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీటి ధరలు కట్టడి చేసేందుకు తగిన చర్యలు ప్రభుత్వం వైపు నుండి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీవో అంజి రెడ్డి,హౌసింగ్ డి ఈ నాగేశ్వర రావు, ఏఈ రజియుద్దీన్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 04

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రైతులకు వ్యవసాయ పరికరాల పై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు.12- పవర్ స్ప్రేయర్, 77- బ్యాటరీ స్ప్రేయర్ , , 1 -ఎరువులు వేసే యంత్రాలు, 4- రోటావే టర్స్,4-ట్రాక్టర్ తో నడిచే డిస్కహారో, కల్టివేటర్,కేజీ వీల్స్,1-బండ్ ఫార్మర్,1-బ్రష్ కట్టర్,1-గడ్డి కట్టేయంత్రం, 1-పవర్ టిల్లర్, తదితర యంత్ర పరికరాలు కావలసిన రైతులు దరఖాస్తుతో పాటు భూమి పట్టాదారు. పాస్ బుక్కుఆధార్ కార్డు జిరాక్సు కాఫీలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు కావలసిన రైతులు ట్రాక్టర్ ఆర్సీ మరియు ఒక ఫోటో తో ఆగష్టు 05/8/2025 వతేదీ నుండి 14/8/2025 వరకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఎస్సీ,ఎస్ టీ రైతులకి 50 శాతం మరియు OBC లకు 40 శాతం సబ్సిడీ పై లభించును.లక్షకు పైగా సబ్సిడీ ఉన్న యంత్రాలను రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగిందని,వ్యక్తిగత రైతులకు ఇవ్వబడవని పత్రిక ప్రకటనలో తెలిపారు.




## అర్ధరాత్రి వాహనం ఢీకొని యువకుడి మృతి

మిర్యాలగూడ ఆగస్టు 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం రాజీవ్ చౌక్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటకు గుర్తు తెలియని వాహనం మోటార్ పై వెళ్తున్న యువకుడు నర్సింహా మీదుగా పోవడంతో తల అంతా నుజ్జు అయి మరణించాడు. పెయింటర్ పని చేస్తున్నాడని పోలీసు టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమనర్సయ్య తెలిపారు. వాహనాన్ని త్వరలో చేదిస్తా న్నారు.